

## రోబో టీచర్

ఆ టీచర్ పాఠం చెబుతూంటే ఒక్కసారిగా క్లాసంతా నిశ్శబ్దం అయిపోయింది. విద్యార్థులందరూ రెప్ప వేయడం కూడా మరిచిపోయి ఆ టీచర్ చెప్పేది శ్రద్ధగా విన్నారు. విద్యార్థులు పాఠాన్ని అంత శ్రద్ధగా విన్నారంటే ఆ టీచర్ సామర్థ్యం ఎంతో తేలికగా ఊహించవచ్చు. కానీ...ఇక్కడ టీచర్ ప్రాణం ఉన్న మనిషి కాదు. ప్రాణం లేని రోబో. టోక్యోలోని ఓ పాఠశాలలో రోబో టీచరమ్మ పాఠాలు చెప్పి విద్యార్థులను తన వైపుకు తిప్పుకుంది. సాయా అనే ఈ రోబోను టోక్యో యూనివర్శిటీకి చెందిన ఓ ప్రొఫెసర్ రూపొందించారు. టెక్నాలజీని విద్యార్థులకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోబోకు రూపకల్పన చేసినట్లు ఆ ప్రొఫెసర్ వివరించారు. అయితే ఇది మామూలు టీచర్లకు ఏ మాత్రం పోటీ కాదని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఈ రోబో పనితనాన్ని టోక్యోలోని ఓ పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రదర్శించినట్లు ఆయన చెప్పారు. సాయా రోబో పాఠం చెబుతున్నంత సేపూ పిల్లలు శ్రద్ధగా విన్నారని అన్నారు. దేశంలోని మారుమూల పల్లెలకు సైతం టెక్నాలజీని తీసుకువెళ్లేందుకు ఈ రోబో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికీ కొన్ని మారుమూల ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో టీచర్ల కొరత ఉందని, దీని ద్వారా ఆ కొరత తీరిపోతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పది సంవత్సరాల విద్యార్థి మాట్లాడుతూ మామూలు కన్నా కూడా రోబో పాఠం చాలా ఫన్నీగా సాగిందని సంతోషంగా చెప్పాడు. అయితే మామూలు టీచర్ విద్యార్థులను ప్రభావితం చేసినంతంగా రోబో టీచర్ చేయలేదని ఆ పాఠశాల టీచర్లు అభిప్రాయపడ్డారు.

*

## 'సరసి' కత

వైశంపాయనుడి తెలివి తేటల కీర్తి కిరీటంలో మరో కలికితురాయి ఈ సంఘటన.

సుబ్బాయమ్మగారు తన పినతల్లికి వొంట్లో బాగోలేదని కబురొస్తే చూడటానికి వెడుతూ వెడుతూ, తను అన్నం వండేననీ, పెట్టుకు తినమనీ భర్త వైశంపాయనుడికి చెప్పి వెళ్లింది. భోజనం చేశాక అన్నం గిన్నెని నీళ్ల పళ్లెంలో పెట్టడం మరిచిపోవద్దనీ, లేకపోతే చీమలు పడతాయనీ మరీమరీ చెప్పిం



# బెటర్ లేట్ దేన్ నెవర్

దామె.

వైశంపాయనుడు క్రికెట్ చూస్తూ ఆ ధ్యాసలోనే అన్నం తినేసి, టీవీ వంక నోరు వెళ్లబెట్టుకుని చూస్తూ కూర్చున్నాడు. అన్నం గిన్నె సంగతే మరిచిపోయాడు.

సాయంత్రం టీమిండియా ఓడిపోయాక, చిరాగ్గా లేచిన వైశంపాయనుడికి టీ తాగాలనిపించింది. వంటింట్లోకి వెళ్లగానే గతుక్కుమన్నాడు. అన్నం గిన్నె నిండా ఎర్ర చీమల పుట్ట! అప్పుడు గుర్తుకొచ్చింది నీళ్ల పళ్లెంలో అన్నం గిన్నె పెట్టమని పెళ్లాం చెప్పిన సంగతి. తన మతిమరుపుకు తనని తానే తిట్టుకున్నాడు.

ఆలస్యంగానైనా అనుకున్న పని చెయ్యాలని 'బెటర్ లేట్ దేన్ నెవర్' అనే మాటలు గుర్తుకు తెచ్చుకున్నాడు. ఓ పళ్లెం నిండా నీళ్లు పోసి, అందులో ఆ చీమలు పట్టిన అన్నం గిన్నెని పెట్టి చేతులు దులుపుకున్నాడు!!

☆